## భవిష్యత్తు పోరాటాల కోసమే వారోత్సవాలు





జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

ఆదివారం 15 సెప్టెంబర్ 2024

# యుద్ధ ప్రాతిపదికన కాల్వ పునరుద్ధరించి రైతులకు సాగునీరు అందించాలి

- రాష్ట్ర రెవెన్యూ , హౌజింగ్, సమాచార పౌర సంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- 4 రోజులలో పనులు పూర్తి చేసి పంట పొలాలకు నీళ్లు వదలాలి
- భారీ వరదల కారణంగా 10 వేల 300 కోట్లకు పైగా నష్టం వాటిల్లింది
- వచ్చే వారం ప్రధాన మంత్రి, కేంద్ర హెూం శాఖ మంత్రులను కలిసి రాష్ట్రానికి వరద సహాయం అందేలా కృషి
- ఇండ్లు పూర్తిగా నష్టపోయిన వారికి నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల రూపాయల పరిహారం
- పాలేరు నియోజక వర్గంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి రోడ్లు, బ్రిడ్జి, పాలేరు ఎడమ కాల్వ గండి ప్రదేశాన్ని పరిశీలించిన మంత్రి



**ఖమ్మం ప్రతినిధి,సెప్టెంబరు 14, ప్రజా జ్యోతి:**

యుద్ధ ప్రాతిపదికన పాలేరు ఎడమ కాల్వ గండి పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందజేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలో పర్యటించారు. ముందుగా కూసుమంచి మండలం హట్యా తండా వద్ద పాలేరు ఎడమ కాల్వ గండి ప్రదేశాన్ని పరిశీలించారు. పాలేరు ఎడమ కాల్వ గండి పూడిక వివరాలు, తాత్కాలికంగా చేపడుతున్న పనులు, శాశ్వత పునరుద్ధరణ పనులు, ప్రధాన కాల్వ స్లాబ్ పునరుద్ధరణ మొదలగు వివరాలను మంత్రి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాల్వ పరిశీలించి ప్రస్తుతం రైతులకు సాగునీరు అందించడానికి చేపట్టే పనులతో పాటు శాశ్వత పునరుద్ధరణ పనులు కూడా సమాంతరంగా జరగాలని మంత్రి అన్నారు. ఎడమ కాల్వ గండి పూడిక పనులు 24 గంటల పాటు జరగాలని, ఇక్కడ అవసరమైన లైటింగ్ ఏర్పాట్లు చేయాలని, కాల్వ తవ్వకం, లైనింగ్ పనులు సమాంతరంగా జరగాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కాల్వ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన నిర్వహించి, 4 రోజులలో పూర్తి చేసి పంట పొలాలకు సాగునీరు - మిగతా3లో



## ఎల్.వి.ఆర్ హాస్పిటల్‌ను పరిశీలించిన మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే మట్టా



**సత్తుపల్లి సెప్టెంబర్14 ప్రజా జ్యోతి.**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, మాజీ ఆత్మ చైర్మన్, వనమా వాసు ఇటీవల నిర్మించిన ఎల్విఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను మంత్రి, ఎమ్మెల్యే తో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న పరిణామాలకు అనుగుణంగా, సత్తుపల్లిలో అత్యాధునిక సేవల తో హాస్పిటల్ ఏర్పాటు చేయటం అభినందనీయమని, దూర ప్రాంతాలకు పోయి, రవాణా వ్యయం తగ్గించుకోవచ్చని, అందుబాటులో ఆధునాతన వైద్యం ఉండటం ప్రజలకు ఎంత ఉపయోగపడుతుందన్నారు.మంచి వైద్యం అందించి మంచి పేరు తెచ్చుకోవాలని వారి కుమారులు లక్ష్మణ సాయి,రామసాయి లను, కోడలు ప్రత్యూషను అభినందించారు. అనంతరం వారిని వనమా కుటుంబ సభ్యులు ఘనంగా సత్కరించినారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, దొడ్డ రాజేంద్రప్రసాద్ (అమ్ములు) ,తోట సుజలా రాణి, రాజేష్, వెంకటరామయ్య, కొత్తూరు కోటేశ్వరరావు, నాగరాజు, సాయి, నాని, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాదు,కమల్ పాషా,కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అన్నదానాన్ని ప్రారంభించిన ఏసిపి రఘు.



సత్తుపల్లి సెప్టెంబర్14 ప్రజా జ్యోతి.: పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ గ్రేటర్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 15వ వాసవి గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం రామాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కల్లూరు ఏసిపి అని శెట్టి రఘు ప్రారంభించారు. సుమారు 4వేల మందికి ఏర్పాటు చేసినారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సాదరంగా ఆహ్వానించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఙ్ఞేశ్వరుడి దయతో 4వేల మంది భక్తులు భోజనం చేయడం ఆనందంగా ఉందని ,ప్రతి ఒక్కరిపై ఆయన ప్రేమ మెండుగా వుండి ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ టీ. కిరణ్,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు సోమిశెట్టి శ్రీధర్, వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ అధ్యక్షులు పసుమర్తి గోపాలరావు, ఉత్సవ కమిటీ కన్వీనర్ రతికంటి సత్యబాబు, గుడిమెట్ల గాంధీ, గంగిశెట్టి గంగాధర జగదీష్ కుమార్, పోలిశెట్టి శ్రీ శివకుమార్, దోసపాటి ప్రసాద్, గుండు ఉమామహేశ్వరరావు, కొత్తూరు కోటేశ్వరరావు, గుడిమెట్ల రామకృష, గాధంశెట్టి సతీష్ , వంటిపల్లి ఆదినారాయణ , గుడిమెట్ల ప్రసాద్, మల్లూరు దిలీప్, గుండు శ్రీనివాసరావు, వనమా నరేష్, గార్లపాటి సత్యనారాయణ, కాటేపల్లి దుర్గారావు, భక్తులు పాల్గొన్నారు .

# తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తాం...

## సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు: చలమాల విట్టల్ రావు




పెనుబల్లి, సెప్టెంబర్ 14, ప్రజా జ్యోతి: భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాగిన రైతాంగ సాయిధ పోరాటంలో జమీందారుల చేతుల్లో ఉన్న పది లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిపెట్టిన ఘన చరిత్ర సిపిఐ ఎం దేనిని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తామని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్రావు పేర్కొన్నారు. పెనుబల్లి మండల పరిధిలో టేకులపల్లి గ్రామ శాఖ మహాసభలను నిర్వహించారు. ముందుగా ఇటీవల మరణించిన సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి గారికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం పనిచేసే ది కమ్యూనిస్టులేనని అన్నారు. ప్రజలు కష్టకాలంలో ఉన్నప్పుడు వారిని వెన్ను తట్టి ధైర్యం చెప్పి వారికి శక్తి మేరకు సహకరించేది కమ్యూనిస్టులేనన్నారు. మామిళ్ళ సోమయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. టేకులపల్లి గ్రామ కార్యదర్శిగా చిలక రామ్ చంద్రు పార్టీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కండ సత్యం, ప్రజా సంఘాల నాయకుడు చిరంజీవి, మాదాసి నాగేశ్వరి, జువా వెంకటేశ్వర్లు, సత్యం, సోమయ్య, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి



## పలు కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే



కల్లూరు సెప్టెంబర్14(ప్రజా జ్యోతి): మండలపరిధిలోని కిష్టయ్య బంజర్ గ్రామపంచాయతీలో గల వీరబ్రహ్మేంద్ర కాలనీవాసులు ఏర్పాటు చేసిన గణనాధుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి పాల్గొన్నారు.అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాగమయి,ఎస్సై షాకీర్ ప్రారంభించి అన్న ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీవాసులపై గణనాథుని దీవెనలు అందరిపై మెండుగా ఉండాలని మీ కోరికలు నెరవేరాలని కోరారు.విగ్నేశ్వరుని ఊరేగింపు జరిగేటప్పుడు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావ రణం లో నిమజ్జనం చేయాలని కమిటీకి తెలియజేశారు. అనంతరం కాలనీ వాసులు ఎమ్మెల్యే రాగమయి,ఏఎంసి చైర్మన్ భాగం నీరజ దేవి లకు విఘ్నేశ్వరుని మేమెంటో ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు.పలు గణేష్ మండపాల్లో జరిగే పూజా కార్యక్రమాలు, అన్నదానా లు,అన్నప్రాసన కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమం లో ఏఎంసి భాగం నీరజా దేవి,ప్రభాకర్ చౌదరి,లక్కినేని కృష్ణ,లక్కినేని రమేష్,కంభంపాటి పుల్లాచారి, రామడుగు పురుషోత్తమా చారి, వాళ్లకుం ట నరసింహారావు, సత్తెనపల్లి శ్రీరామా చారి,ఎల్లంకి సూర్యం, చింతోసు నాగభూషణాచారి,భూక్య శివ నాయక్,వెనిగళ్ళ నాగేశ్వరరావు, ముచ్చర్ల వేణుమాధవాచారి,శివాజీ పోతుగంటి తిరుమల చారి, కాలనీవాసులు మహిళలు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం



పెనుబల్లి, సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి: పెనుబల్లి మండలం మండల పాడు గ్రామంలో వినాయక చవితి సందర్భంగా శనివారం అన్నదాన కార్యక్రమమును శ్రీ ఆంజనేయ స్వామి గుడి వద్ద వైయస్సార్ సెంటర్ లో యువత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమును శ్రీ రాజ సాయి మందిర చైర్మన్ జన్నారెడ్డి నర్సింహా రెడ్డి ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో ఎడవల్లి బ్రదర్స్, సాంబ కుల శివ, భారంపూడి నరేంద్ర, ఓరుగంటి అజయ్, పడగల సతీష్, మంచినీళ్ళ వెంకటేశ్వరరావు, ఎడవల్లి వం శీ, వెంకటేశ్వర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వరదబాధితులకు అండగా... రేపాకుల రామకృష్ణ




కల్లూరు సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి) : సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు మట్టా రాగమయి,రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ఆదేశాల మేరకు కల్లూరు మండల యువజన కాంగ్రెస్ నాయకులు, మట్టా కుటుంబ అత్యంత సన్నిహితుడు రేపాకుల రామకృష్ణ ఇటీవల వరదలతో నిరాశ్రయులైన ఖమ్మం ప్రజలకు తన వంతు సాయంగా కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి కి 1 క్వింటా బియ్యాన్ని కల్లూరు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, భూక్యా శివకుమార్ నాయక్, మట్టా రామకృష్ణ,తురాబ్ అలీ, మూకర విజయ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి భౌతిక గాయానికి ఢిల్లీలో నివాళులర్పించిన ఆపార్టీ జిల్లా నాయకులు.



ముదిగొండ సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి) : సిపిఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆరోగ్యంతో ఈనెల 12న అనారోగ్యంతో ఢిల్లీలో మృతి చెందిన విషయం విధితమే. సిపిఐ(ఎం) జిల్లా నాయకులు వాసిరెడ్డి వరప్రసాద్,వై విక్రమ్,ఎండి జబ్బార్, నవీన్ రెడ్డి ఢిల్లీ వెళ్లి ఏచూరి బౌతికగాయానికి శనివారం పుష్పగుచ్చాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆయన మృతికి సంతాపాన్ని వ్యక్తం చేస్తూ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వారు తెలిపారు.ఏచూరి లేని లోటు సిపిఐ(ఎం) పార్టీకి తీవ్ర నష్టమని వారు పేర్కొన్నారు.

# ఘనంగా హిందీ దివస్




కల్లూరు సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని సెంచరీ టెక్నో స్కూల్ నందు జాతీయ భాష హిందీ దినోత్సవం సందర్భంగా భాష గొప్పతనాన్ని తెలియజేసే విధంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.వ్యాసరచన,క్విజ్, స్పీచ్,నృత్య ప్రదర్శనలతో హిందీ భాష గొప్పతనాన్ని అందరికీ తెలిసే విధంగా నిర్వహించారు.హిందీ భాష గొప్పతనం విద్యార్థులందరికీ తెలిసే విధంగా ఏర్పాటు చేసిన హిందీ ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాంశాల కరస్పాండెంట్ ఏగుపాటి కృష్ణారావు,ప్రిన్సిపాల్ ఎండి బర్కతుల్లా,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ 43 డివిజన్లో ప్రత్యేక పూజలు



## సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

ఖమ్మం, సెప్టెంబర్ 14, ప్రజాజ్యోతి: ఖమ్మం నగరంలోని 43 డివిజన్లో శనివారం నాడు సండ్ర వెంకట వీరయ్య దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా వెంకట వీరయ్య మాట్లాడుతూ ఖమ్మం నగరంలోని ప్రజలు కుల మతాలకు అతీతం గా మరియు మతసామరస్యంతో ఈ గణనాధుని పూజించాలని ఎలాంటి విద్వేషాలు లేకుండా నిమజ్జనాన్ని కూడా మంచిగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేసినారు తదనంతరము అన్నదాన కార్యక్రమం నిర్వహించామని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు నిర్వాహకులు బుర్రి రాహుల్ బుర్రి వర్షిని బుర్రి సాహితి సందీప్ సౌజన్య త్రివేణి రమేష్ బుర్రి ఇందిరా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## గణేష్ ఉత్సవ కమిటీలకు పోలీసుల సూచన.



సత్తుపల్లి రూరల్, సెప్టెంబర్ 14: (ప్రజా జ్యోతి) నిత్య పూజలు అందుకొని నిమజ్జనానికి కొలువు తీరిన గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేయడానికి సిద్ధమవుతున్న ఉత్సవ కమిటీకి పోలీస్ శాఖ పలు సూచనలు జారీ చేసింది.తమ గ్రామాల్లోని గణేష్ విగ్రహాలను సూర్యాస్తమయంలోపు నిమజ్జనం చేయాలి, ఊరేగింపు సమయంలో డీ.జేలు ఉపయోగించకూడదు, బాణాసంచాలు పేల్చకూడదు, మద్యం సేవించి డాన్సులతో వాహనాలకు ఆటంకం కలిగించకూడదు, విగ్రహ నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలి, గణేష్ లడ్డు వేలం పాటలు రోడ్లపై నిర్వహించకూడదు, అనే అంశాలను గణేష్ ఉత్సవ కమిటీకి సత్తుపల్లి సీఐ కిరణ్ సూచించారు. నియమాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి వక్రీకరించింది.

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు విమర్శ.

## మచ్చా వీరయ్య,యర్రమనేని వెంకట నరసయ్యలకు ఘన నివాళులు.



ముదిగొండ సెప్టెంబర్14(ప్రజా జ్యోతి) : వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని మతోన్మాద బీజేపీ పార్టీ వక్రీకరిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుల భాగం హేమంతరావు విమర్శించారు. సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలలో భాగంగా మండల పరిధిలో గోకినేపల్లిలో మచ్చా వీరయ్య,యర్రమనేని వెంకటనరసయ్యల స్థూపాల వద్ద శుక్రవారం పుష్పగుచ్చాలు వేసి ఘనంగా నివాళులర్పించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం ను,ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ విలీన దినోత్సవంను అధికారకంగా నిర్వహించకుండా ప్రజలను మోసం చేస్తూ,ప్రజా పాలన ముసుగులో కంటితుడుపు చర్య చేపట్టిందని ఆయన ధ్వజమెత్తారు.బారత కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో సాగిన తెలంగాణ సాయుధపోరాటం లో బీజేపీ పాత్ర లేదని,కావాలనే చరిత్రను బీజేపీ నాయకులు తప్పు దోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు.తెలంగాణ చరిత్రను,బీజేపీ మత పోరాటంగా చిత్రీకరిస్తూ ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందన్నారు.సాయుధ పోరాటం గ్రామ, గ్రామాన సాగిందని అనేక మంది కమ్యూనిస్టు యోధులు పోరాటంలో అశువులు బాశారని ఆయన చెప్పారు.అమరుల త్యాగ ఫలితమే జమిందార్,జాగిర్దారి వ్యవస్థలు రద్దయి,10 లక్షల ఎకరాల భూమి పేదలకు దక్కిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో కమ్యూనిస్టు పార్టీ అత్యంత కీలకమైన పాత్ర పోషించిందన్నారు ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి కార్యదర్శి పోటు ప్రసాద్,జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మహ్మద్ మౌలానా,మండల కార్యదర్శి రావులపాటి శ్రీనివాసరావు,సీనియర్ నాయకులు పయ్యావుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో మంత్రి తనయుడు తుమ్మల యుగంధర్





ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 14, ప్రజా జ్యోతి: శ్రీ గణేష్ పద్మశాలి ఉత్సవ కమిటీ 19వ వార్షికోత్సవం నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈరోజు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈరోజు అన్నదాన కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కుమారుడు తుమ్మల యుగేందర్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ అనేక గణేష్ మండపాలను దర్శించుకోవడం జరిగిందని అదేవిధంగా పద్మశాలి కళ్యాణ మండపం నందు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఖమ్మం నగరంలో వరదలు రాకుండా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కామర్తపు మురళి, అన్నప్రసాద దాత అమృతం శ్రీనివాస్,ఉత్సవ కమిటీ సభ్యులు గుడ్ల వీరభద్రం, కూరపాటి సతీష్, అమృతం మల్లికార్జున్, చిలుకోటి శ్రీనివాస్, గడ్డం భాస్కర్, గంజి రవి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఖమ్మంలో చిట్యాల శ్వేతకు ఘన సన్మానం








ఖమ్మం, సెప్టెంబర్ 14, ప్రజా జ్యోతి : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు , వీరనారి చిట్యాల ఐలమ్మ ముని మనవరాలు , చిట్యాల ఐలమ్మ ఆశయ సాధన సమితి అధ్యక్షురాలు చిట్యాల శ్వేత తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమితులైన అనంతరం తొలిసారిగా ఖమ్మం విచ్చేస్తున్న సందర్భంగా వీరనారి మణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం లో ఘనంగా సన్మానించనున్నట్లు ఆ కమిటీ జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , గౌరవ అధ్యక్షురాలు షేక్. నజిమా శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ ఎదురుగా గల హోటల్ శ్రీధర్ కాన్ఫరెన్స్ హాల్లో ఆదివారం ఉదయం 10 గంటలకు చిట్యాల శ్వేత కు సన్మాన కార్యక్రమం తలపెట్టామని , ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.

# గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షాలు : పోలీస్ కమిషనరం








**ఖమ్మం క్రైమ్, సెప్టెంబర్ 14, ప్రజా జ్యోతి:**గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో పాటు ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ట్రాఫిక్ ఆంక్షల నేపథ్యంలో సోమవారం నాడు వాహనదారులు గణేష్ నిమజ్జనం, శోభాయాత్ర జరిగే రూట్లు కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని సూచించారు. వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా జిల్లా పోలీస్, రెవిన్యూ, మున్సిపల్ , ఆర్ అండ్ బి, వైద్య విద్యుత్ శాఖల సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ తెలిపారు . విగ్రహాల నిమజ్జనం ప్రాంతాలలో సీసీ కెమెరాలు, బారికేడ్లను ఏర్పాటు చేసి నిరంతరం పోలీస్ నిఘాలో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఖమ్మం డివిజన్‌లోని సుమారు ఏడు వందలు గణేష్ విగ్రహాలను రెండు ప్రాంతాలలో నిమజ్జనం చేస్తారనే అంచన వుందని తెలిపారు. సకాలంలో నిమజ్జనం ముగిసేవిధంగా ఉత్సవ కమిటీలు చొరవ తీసుకొవాలని సూచించారు. నిమజ్జనం సమయంలో ఒక్కొక్క వాహనం వేంటఇద్దరని మాత్రమే లోనికి అనుమతించాలని ఆదేశించారు. అన్నివర్గాల ప్రజలు సమన్వయంతో వ్యవహరిస్తూ గణేష్ నిమజ్జనం శాంతియుత వాతావరణంలో జరిగేలా తమవంతు సహకారం అందించాలని కోరారు. శోభయాత్రలో సౌండ్ సిస్టమ్ , డిజెల , లేజర్ కిరణాలు వినియోగించడం నిషిద్ధమని తెలిపారు, వాహనాల డ్రైవర్లు మద్యం, మత్తు పానీయాలు సేవించవద్దని నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గతంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రజలు, నిర్వహులు పూర్తి సహకారం అందించారని అదే స్పూర్తితో పోలీసులకు సహకరించి నిమజ్జన కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలో నిమజ్జనం సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అడిషనల్ డీసీపీలు నరేష్ కుమార్ ,ప్రసాద్ రావు, విజయబాబు తో పాటు సుమారు 700 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**పోలీస్ బందోబస్తు :**ఏసిపిలు -7, సీఐలు-18, ఎస్సైలు 62, ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుల్ -175, కానిస్టేబ-405, హెూంగార్డులు - 159 .ఖమ్మం నగరంలో గణేష్ శోభాయాత్ర కొనసాగించవలసిన మార్గాలు I. మామిళ్లగూడెం ఏరియా గణేష్ విగ్రహాల ఊరేగింపు మయూరిసెంటర్-కిన్నెర- జడ్పీ సెంటర్ - చర్చి కాంపౌండ్ - ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్ కు చేరుకోవాలి. II. ఆర్టిఏ కార్యాలయం/బ్యాంక్ కాలనీ ప్రాంతం గణేష్ విగ్రహాల ఊరేగింపు ఎన్టీఆర్ సర్కిల్- ఇల్లందు క్రాస్ రోడ్డు- జడ్పీ సెంటర్- చర్చి కాంపౌండ్- ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్. III. రోటరీ నగర్, ఇందిరానగర్ ప్రాంతం గణేష్ విగ్రహాల ఊరేగింపు మమత ఎక్స్ రోడ్ వి ఆర్ కె సిల్క్స్- ఇల్లందు క్రాస్ రోడ్ - జడ్పీ సెంటర్- చర్చి కాంపౌండ్ - ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్. IV. కస్బాబజార్ మరియు కమాన్‌బజార్ ప్రాంతంలో గణేష్ విగ్రహాల ఊరేగింపు చర్చి కాంపౌండ్ ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్. V. గొల్లగూడెం మరియు శ్రీ నగర్ కాలనీ - లకారం ట్యాంక్ బండ్ ప్రాంతం నుండి గణేష్ విగ్రహాల ఊరేగింపు ట్యాంక్ బండ్- టాటా మోటార్స్-చెర్వుబజార్- చర్చి కాంపౌండ్- ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్. VI. శ్రీరామ్‌హిల్స్, ముస్తఫానగర్ ప్రాంతం నుంచి గణేష్ విగ్రహాల ఊరేగింపు ముస్తఫానగర్- చర్చి కాంపౌండ్- ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్. VII. ఖమ్మం వైరా రోడ్డు ప్రాంతం గణేష్ విగ్రహాల ఊరేగింపు జడ్పీ సెంటర్ చెర్వుబజార్- చర్చి కాంపౌండ్- ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్. VIII. సారధినగర్ గాంధీ చౌక్ ప్రాంతం గాంధీ నుండి గణేష్ విగ్రహాల ఊరేగింపు గాంధీచౌక్- నాయుడు సిల్క్స్- పి ఎస్ ఆర్ రోడ్- గుంటిమల్లన్న - ట్రంక్ రోడ్- నయాబజార్ మున్నేరు నిమజ్జనం పాయింట్..

**గణేష్ నిమజ్జనం ఆనంతరం వాహనాల తిరుగు ప్రయాణం :**రూట్ నెంబర్ - Iమున్నేరు - పంపింగ్ వెల్ రోడ్డు - త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ - హరకర బావి సెంటర్ -మూడు బోమ్మల సెంటర్ -బోస్ బోమ్మ సెంటర్ - చర్చికంపౌండ్ రూట్ నెంబర్ - IIమున్నేరు - పంపింగ్ వెల్ రోడ్డు - త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ - హరకర బావి సెంటర్ -మూడు బోమ్మల సెంటర్ -బోస్ బోమ్మ సెంటర్ - చర్చికంపౌండ్-బోమ్మల - ఇల్లందు క్రాస్ రోడ్డు - ఎన్టీఆర్ సర్కిల్ లేదా మమత సర్కిల్ మీదుగా వెళ్ళగలరు. రూట్ నెంబర్ - IIIప్రకాష్ నగర్ మున్నేరు - సెయింట్ జోసెఫ్ సెంటర్ - చర్చి కంపౌండ్ 1. ప్రకాశనగర్ బ్రిడ్జి మరియు కాల్వఒడ్డు బ్రిడ్జిల ద్వారా ఇరువైపులా అన్నిరకాల వాహనాల రాకపోకలు గణనాదుల నిమజ్జన కార్యక్రము పూర్తయ్యేవరకు నిషేదము 2. రాపర్థినగర్-కరుణగిరి బ్రిడ్జి ద్వారా సాధారణ వాహనములను మాత్రమే అనుమతించబడును కావున ప్రజలు ట్రాఫిక్ ఆంక్షలను పాటించాలని విజ్ఞప్తి. 3. మయూరి బ్రిడ్జి మీద నుంచి నిమర్జనం సమయంలో వాహనాల రాకపోకలు నిషేధం మరియు గణనాదుల ఊరేగింపు మయూరి బ్రిడ్జి మీదుగా అనుమతించబడదు. 4. నిమజ్జనం అనంతరం రాపర్తి నగర్, న్యూ బస్టాండ్, ఎన్టీఆర్, మమత వైపు వెళ్ళు వాహనాలు నెహ్రూ సర్కిల్ నుంచి ఎఫ్సీఐ గౌదాం ల మీదుగా అనుమతి లేదు. అట్టి వాహనాలు కాలవొడ్డు, త్రి టౌన్ పోలీస్ స్టేషన్, మిర్చి మార్కెట్, చర్చ్ కాంపౌండ్, చెరువుబజార్, జడ్పీ, ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా వెళ్ళగలరు. ఖమ్మం రూరల్ మండలం నుండి గణేష్ విగ్రహాల నిమజ్జనం పాయింట్ మరియు వచ్చే మార్గాలు 1. నాయుడుపేట, జలగంనగర్, పెద్ద తండా, సాయిప్రభాతనగర్, సాయి గణేష్ నగర్, సూర్య నగర్, కరుణగిరి, రాజీవ్ గృహకల్ప, ఏదులాపురం, ముత్తగూడెం, రెడ్డిపల్లి ప్రాంతములోని గణనాదుల నిమజ్జనము నాయుడుపేటవైపు ఏర్పాటు చేసిన మున్నేరు నది రాంప్ ద్వారా నిమజ్జనం చేయవలెను 2. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని తీర్దాల, మంగళగూడెం, మద్దివారిగూడెం, పోలిశెట్టిగూడెం, గూడూరుపాడు, తనగంపాడు, కస్న తండ, కాచిరాజుగూడెం, ఎంవి పాలెం, ఆరెకోడు, ఆరెకోడు తండ, వల్య తండ, పిట్టలవారిగూడెం, పోలే పల్లి, గోల్లపాడు ,పల్లెగూడెం గ్రామాల గణనాదులు తీర్థాల వద్ద మున్నేరులో నిమర్జనం చేయవలెను.

# వరద ముంపు ప్రాంతాల జర్నలిస్టులకు ఐఎంఏ చేయూత

**- జర్నలిస్టులకు నిత్యవసర సరుకులు పంపిణీ**

**- జర్నలిస్టుల కష్టసుఖాల్లో పాలు పంచుకోవడం సంతృప్తికరం**

**- ఐఎంఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంభంపాటి నారాయణరావు, జగదీష్ బాబు**

**ఖమ్మం, సెప్టెంబర్ 14, ప్రజా జ్యోతి :** మున్నేరు వరద ఉధృతకి ప్రజలు నిరాశ్రయులై ఇబ్బందులు పడుతున్నప్పుడు జర్నలిస్టులు వారి కష్టాలను ప్రభుత్వానికి ప్రపంచానికి తెలియజేసి ఆదుకునే విధంగా కృషి చేస్తున్న కొందరు జర్నలిస్టులు కుటుంబాలు అదే మున్నేరు వరద ప్రభావానికి నిరాశ్రయులైన్నారు. జర్నలిస్టుల కష్టసుఖాల్లో పాలు పంచుకోవడం సంతృప్తికరంగా ఉందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు, డాక్టర్ కె. జగదీష్ బాబు లు అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని ఐఎంఏ హాల్ నందు శనివారం 30 మంది జర్నలిస్టులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు, డాక్టర్ కె. జగదీష్ బాబు, మాజీ అధ్యక్షులు డాక్టర్ భాగం కిషన్ రావు, సీనియర్ వైద్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, డాక్టర్ రవ్వా సుధీర్ లు మాట్లాడుతూ... అందరి సమస్యలను కష్టసుఖాలను ప్రభుత్వాలకు, ప్రపంచానికి తెలియజేసే జర్నలిస్టులు ఆపదలో ఉన్నప్పుడు సహాయం చేయటం సంతృప్తికరంగా ఉందన్నారు. అదేవిధంగా మున్నేరు వరద ఉధృతికి నిరాశ్రయులైన ప్రజలకు కూడా ఐఎంఏ ఆధ్వర్యంలో కస్నాతండా బొక్కల గడ్డ, రాజీవ్ గృహకల్ప తదితర ప్రాంతాల్లో నిత్యవసర సరుకులు పంపిణీ చేసి తమ వంతుగా సహాయం అందించమన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టెంజు జిల్లా అధ్యక్షులు సివిఆర్ శ్రీను, ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం, టీయూడబ్ల్యూజే (టిజెఎఫ్) ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్



సెక్రటరీ కొరకొప్పుల రాంబాబు, సీనియర్ జర్నలిస్ట్ కట్టేకోల నరసయ్య, మందా మోహన్, శ్రీధర్, నాగేశ్వరరావు, సతీష్, బాబు, ఉమేష్, సాయి, విజయ్, సుధాకర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు పోరాటాల కోసమే వారోత్సవాలు

## సాయుధ పోరాట యోధుల త్యాగం అజరామరం

## చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి

## వారోత్సవ సభలలో బాగ

## పార్టీ పతాకాలను ఆవిష్కరించిన పోటు




ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 14, ప్రజా జ్యోతి: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఘట్టాలను నేటి తరాలకు తెలియజేసి భవిష్యత్తు పోరాటాలకు కార్యోన్ముఖులను చేసేందుకు తెలంగాణ రైతాంగా సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. తెలంగాణ పోరాట చరిత్రను నేటి తరాలకు తెలియజేసేందుకు పాఠ్యాంశాలలో చేర్చాలని హేమంతరావు డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా శనివారం ఖమ్మం రూరల్, ముదిగొండ, నేలకొండపల్లి, బోనకల్, చింతకాని మండలాల్లో తెలంగాణ అమరవీరుల స్తూపాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడంతో పాటు గ్రామాలలో ర్యాలీలు నిర్వహించి పార్టీ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన



పలు సభలలో హేమంతరావు మాట్లాడుతూ నైజాం నవాబు మీర్ ఉస్మాన్అలీఖాన్ పాలనలో తెలంగాణ ప్రజలకు ప్రాణ, మాన, ఆస్తికి రక్షణ లేకుండాపోయిందని అరాచకం రాజ్యమేలిందన్నారు. వెట్టిచాకిరికి వ్యతిరేకంగా భూమి, భూక్తి, విముక్తి పేరిట కమ్యూనిస్టులు పోరాటాలు సాగించారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నవాబు ఆజాద్ హైదరాబాద్ పేరిట స్వాతంత్ర్య రాజ్యంగా ప్రకటించుకోవడంతో ఆంధ్ర మహాసభ, భారత కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చాయని హేమంతరావు తెలిపారు. సాయుధ దళాలు వేల గ్రామాలను విముక్తి చేస్తూ లక్షలాది ఎకరాల భూమిని పంపిణీ చేశాయని ఈ పోరాటంలో నాలుగున్నర వేల మంది అమరులయ్యారు. ఓటమి దశలో ఢిల్లీ వెళ్లిన మీర్ ఉస్మాన్ అలీఖాన్ ప్రభుత్వం శరణుకోరి ఒప్పందం చేసుకున్నాడని అందులో భాగమే తెలంగాణలో పటేల్ సైన్యాల నాటకమన్నారు. కమ్యూనిస్టులకు కీర్తి దక్కకూడదన్న లక్ష్యమే కాని సైన్యాల –వల్ల ఒరిగింది లేదన్నారు. కమ్యూనిస్టులు లేకుంటే మరో కశ్మీర్ తెలంగాణ దేశం నడిబొడ్డున రగులుతూనే ఉండేదన్నారు. చరిత్రను బిజెపి –వక్రీకరిస్తుందని మత పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందని హేమంతరావు తెలిపారు. పోరాటానికి పిలుపునిచ్చిన మగ్దూం –మోహినుద్దీన్, అమరుడు బందగీ, పోరాడిన రజన్అలీ లాంటి వారు ముస్లింలు కాదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ విలీన దినంగా ప్రకటిస్తామని తెలంగాణ ప్రజలను మోసం చేస్తే కాంగ్రెస్ ప్రజా పాలన అంటూ కంటితుడుపు చర్యలు చేపట్టిందని హేమంతరావు తెలిపారు.

ఖమ్మం రూరల్:ఖమ్మం రూరల్ మండలం ఎం. వెంకటాయపాలెం గ్రామంలోని గంగవరపు శ్రీనివాసరావు, విజయ్ కుమార్ స్తూపాల వద్ద పూలమాలలు వేసి –నివాళులర్పించారు. సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మహ్మద్ మౌలానా తదితరులు ప్రసంగించగా రాష్ట్ర –నాయకులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఏపూరి లతాదేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి –వెంకటేశ్వరరావు, అజ్మీర రామ్మూర్తి, సిహెచ్ సీతామహాలక్ష్మి, మిడకంటి వెంకటరెడ్డి, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, పగడాల –మల్లేష్, తాటి నిర్మల, గాదె లక్ష్మి నారాయణ, ఉన్నం రంగారావు, చంద్రావు, నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ. ఏనుగు గాంధీ, –మోహన్రావు తదితరులు పాల్గొన్నారు. కాచిరాజుగూడెంలో పార్టీ పతాకాన్ని పోటు ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు సిపిఐలో చేరారు.

తిరుమలాయపాలెం:తెలంగాణ పోరాట యోధుడు చావా వెంకటేశ్వరరావుకు సిపిఐ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా కొక్కిరేణి గ్రామంలో వెంకటేశ్వరరావు స్తూపం వద్ద ఆయన చిత్ర పటానికి సిపిఐ నాయకులు బాగం హేమంతరావు, పోటు ప్రసాద్,మహ్మద్ మౌలానా తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ పతాకాన్ని రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డిఆవిష్కరించారు.

–నేలకొండపల్లి :–నేలకొండపల్లిలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కర్నాటి కృష్ణయ్య స్తూపం వద్ద సిపిఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ పతాకాన్ని మహ్మద్ మౌలానా ఆవిష్కరించారు. సిపిఐ నాయకులు బాగం హేమంతరావు, పోటు ప్రసాద్ తదితరులు ప్రసంగించగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్, మండల నాయకులు మారిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండలో:–మండల పరిధిలోని గోకినేపల్లి గ్రామంలో సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా సిపిఐ నాయకులు అమరవీరులకు నివాళులర్పించారు.యరమల వెంకటనర్సయ్య, రాజమ్మ, మచ్చా వీరయ్య, రావెళ్ల సత్యనారాయణ తదితర అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.పార్టీ పతాకాన్ని లింగయ్య ఆవిష్కరించగా మండల కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం మున్నేరు పరివాహక ప్రాంతంలో కొనసాగుతున్న స్వచ్ఛంద సేవ సంస్థల సహకారం



## కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

## స్వచ్ఛంద సేవ సంస్థల సహకారం అభినందనీయం తుంబూరు దయాకర్ రెడ్డి

ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 14, ప్రజా జ్యోతి: మున్నేరు వరద ప్రవాహంతో సర్వం కోల్పోయిన విద్యార్థులకు కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, రాక్ వెల్ ఇంటర్నేషనల్ స్కూల్ హైదరాబాద్ సహకారంతో జలగం నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా దుస్తువులు,నోటు పుస్తకాలు ,స్టేషనరీ వస్తువులను కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కొల్లి కల్పన చౌదరీ నేతృత్వం లో రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ ఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, టీ జి ఓ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరై పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దెందుకు ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ముందుకు సాగాలని వారు కోరారు. వరదలు ఇతర ఏ కారణాలచే విద్యార్థుల చదువులు ఆగకూడదని సంకల్పంతో కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మారుమూల గిరిజన ప్రాంతలతో సహా స్వచ్ఛందంగా నిరుపేదలకు, విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తమ సంస్థ సహకారం ఉంటుందని తెలిపారు. కొల్లి ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను దయాకర్ రెడ్డి అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా



కార్యక్రమాలు చేపట్టి వారిని పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కల్పనా చౌదరి ,పాఠశాల హెచ్ఎం ఎంఈఓ శ్యాంసన్ ,ఉమ్మడి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్స్ మూడు సురేష్ చౌహాన్ , రూప్లా నాయక్, లావణ్య తదితరులు పాల్గొన్నారు

# చిత్తడి బతుకులకు మంత్రి పొంగులేటి కుటుంబం చేయూత

### సర్వం కోల్పోయిన వారికి మేమున్నామనే భరోసా

### ఇంటింటికి తిరిగి ధైర్యం చెబుతూ పీఎస్ఆర్ ట్రస్ట్ తరుపున ఆర్థిక సాయం

### హర్షం వ్యక్తం చేస్తున్న బాధిత కుటుంబాలు



ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 14, ప్రజా జ్యోతి : వరదభీభత్సానికి సర్వం కోల్పోయిన పాలేరు నియోజకవర్గంలోని బాధిత కుటుంబాలకు మేమున్నామనే భరోసా ఇవ్వడానికి ముందుకొచ్చారు మంత్రి పొంగులేటి కుటుంబ సభ్యులు ఇంటింటికి తిరిగి ధైర్యం చెబుతూ పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున ఆర్థిక సాయం అందిస్తున్నారు. మంత్రి హోదాలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలోని ఒక్కో బాధిత కుటుంబానికి రూ. 16,500నష్టపరిహారంతో పాటు నిత్యావసరాలను సకాలంలో చేర్చడంలో సఫలీకృతులయ్యారు. ఎనలేని సేవా దృక్పథం కలిగిన పొంగులేటి తొలుత తమ పీఎస్ఆర్ ట్రస్ట్ తరుపున వారం రోజుల పాటు మూడు పూటల బాధిత కుటుంబాలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ట్రస్ట్ సభ్యులు, పార్టీ నాయకుల సహకారంతో బాధితుల ఇళ్ల వద్దకు ఆహారాన్ని పంపించారు. ప్రభుత్వం తరుపున అందిన సాయంతో పాటు తమ ట్రస్ట్ తరుపున ఆర్థిక సాయం అందించేందుకు నిర్ణయం తీసుకుని తన సతీమణి పొంగులేటి మాధురి, సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి తో పాటు ట్రస్ట్ సభ్యులు వై. రామకృష్ణ రెడ్డి, డి. శ్రీనివాస రెడ్డి తో పాటు ఇతర కుటుంబ సభ్యుల ద్వారా బాధిత కుటుంబాలకు సాయం అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. పాలేరు నియోజకవర్గంలో వరద ముంపుకు గురైన ప్రతీ కుటుంబానికి రూ. 5వేలు ఆర్థికసాయంతో పాటు రెండు దుప్పట్లు, రెండు చీరలు, లుంగీలు, టీషర్ట్ లు, టవల్స్ ను అందిస్తున్నారు. అందులో భాగంగా ఖమ్మం రూరల్ మండలంలోని నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీలో 214, రాజీవ్ గృహకల్పలో 249, వికలాంగుల కాలనీ, సాయి నగర్ లోని 222, జలగం నగర్ లో 721, కెబిఆర్ నగర్ లో 199, టెంపుల్ సిటీలో 308, సాయి ప్రభాత్ నగర్ లో 111, అభయ టౌన్ షిప్ లో 527, దానవాయిగూడెంలో 527, రామన్నపేటలో 719 కుటుంబాలకు శనివారం రోజున సాయం అందించారు. మిగిలిన ప్రాంతాల్లోనూ ఈ ప్రక్రియ కొనసాగిస్తామని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. సాయం అందుకున్న బాధిత కుటుంబాలు తాము నమ్మి గెలిపించుకున్న పొంగులేటి శీనన్న తమకు అన్ని విధాలుగా అండగా నిలవడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వరద బాధితులకు చేయూతనివ్వటం అభినందనీయం...





### ఎమ్మెల్యే మట్టా.

సత్తుపల్లి సెప్టెంబర్14 ప్రజా జ్యోతి.: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, ఖమ్మం లోని ప్రజలు సర్వం కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉంటే, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మన ఖమ్మం.. మన సాయం అనే నినాదంతో సర్వం కోల్పోయిన వారికి ఎంతో కొంత సహకారం అందించాలని నియోజకవర్గంలోని ప్రజలను కోరగా, శనివారం గౌరిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రైతులు రు..32 వేలు నగదు, పట్టణానికి చెందిన సత్తుపల్లి యువ సేవా సమితి ఆధ్వర్యంలో 10 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేకి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, వారికి ఎంత తోడ్పాటు అవుతుందని, దాతలు ముందుకు వచ్చి సేవ చేయటం అదృష్టమని వారందరికీ అభినందనలు తెలిపారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు, గాదె చెన్నారావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు, రఫీ ,చారి ,గఫార్, యూనిస్, వంగరి రాకేష్, నాగిరెడ్డి, యువసేవ సమితి బాధ్యులు ఉన్నారు.

## ఎంపీ రఘురాం రెడ్డి చొరవతో రోడ్డు మరమ్మతు పనులు



ఖమ్మం, సెప్టెంబర్ 14, ప్రజా జ్యోతి: ఇటీవల భారీ వర్షాలకు మున్నేరు ఉప్పొంగి నగరంలోని 29వ డివిజన్ సుందరయ్య నగర్ లైన్ ప్రాంత%శీ%లో రోడ్డు దెబ్బతినగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చొరవతో మరమ్మతు పనులు ప్రారంభమయ్యాయి. గతంలో వరద బాధితులను కలిసేందుకు ఎంపీ వెళ్ళినప్పుడు స్వయంగా పరిశీలించారు. సంబంధింత అధికారులతో మాట్లాడి ఇక్కడి ప్రజల సౌకర్యార్థం పనులు చేపట్టాలని ఆదేశించారు. దీంతో అక్కడ రోడ్డు చదును, మరమ్మతు పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఎంపీ చొరవ పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ఐ.ఎస్.టి.ఈ సెమినార్.




సత్తుపల్లి రూరల్, సెప్టెంబర్ 14:(ప్రజా జ్యోతి) : మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఐ.ఎస్.టి.ఈ విద్యార్థుల అధ్యయనాన్ని నూతనంగా ఏర్పాటు చేయబడినదని కళాశాల సెక్రటరీ,కరెస్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ డా"ఎస్.వి. ఎస్ రామకృష్ణంరాజు మాట్లాడుతూ ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అధ్యయనం ఉపాధ్యాయులకు నాణ్యమైన శిక్షణ అందించడం విద్యార్థుల పర్సనాలిటీ డెవలప్మెంట్ అభివృద్ధిలో తోడ్పడుతుందని ఆయన వివరించారు. యూనివర్సిటీ నుండి డిగ్రీ , డిప్లమా తత్సమాన విద్యా అర్హత కలిగి ఉపాధ్యాయ, సాంకేతిక విద్యలో ఉన్నవారు ఐ.ఎస్.టి.ఈ లో సభ్యత్వం పొందవచ్చునని తెలిపారు. టెక్నాలజీ రంగంలో మారుతున్న పరిణామాలను దృష్ట్యా పరిశోధనలు ప్రోత్సహించడం, పారిశ్రామికవేత్తలు మధ్య సోదరా భావాన్ని పెంపొందించడానికి ఐ.ఎస్.టి.ఈ సమర్థవంతంగా ఉపయోగపడుతుందని ప్రొఫెసర్ రామకృష్ణంరాజు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్ ఊటుకూరి శేషారత్న కుమారి మాట్లాడుతూ తమ కళాశాల నుండి ఐ.ఎస్.టి .ఈ లో 247 మంది విద్యార్థినీ,విద్యార్థులు రిజిస్ట్రేషన్ అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఇంచార్జ్ బొల్లా.రామకృష్ణ అసోసియేట్ ప్రొఫెసర్, వివిధ విభాగాల ప్రొఫెసర్లు, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లు నందిని ని అడ్డుకోలేదు



ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 14, ప్రజా జ్యోతి:డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని వాహనాన్ని యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకున్నట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని యూత్ కాంగ్రెస్ నాయకులు నవాజ్ తెలిపారు. ఈ మేరకు ఖమ్మంలో ఆయన విలేకరులు సమావేశంలో మాట్లాడుతూ ఎడ్లపల్లి సంతోష్ అనే యువజన కాంగ్రెస్ నాయకుడు కోణార్క్ హోటల్ వద్ద దొంగ ఓట్లు వేస్తున్నారని, తక్షణమే నన్ను అక్కడికి రమ్మనడంతో తాను వెళ్ళినానని అక్కడ ఎటువంటి దొంగ ఓట్లు వేయటం జరగలేదని కొంతమంది ఆంధ్ర ప్రాంతానికి చెందిన వ్యక్తులు టిఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎడ్లపల్లి సంతోష్ తమకు సమాచారం ఇవ్వడంతో మేము అక్కడికి వెళ్లి దొంగ ఓట్ల విషయం గురించి వారిని అడగగా సంతోష్ తన దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయని తన లాప్టాప్, తదితర ఆధారాలను పోలీసులు తీసుకువెళ్లారని తమకు చెప్పినట్లు నవాజ్ తెలిపారు. అనంతరం అక్కడ నుంచి సంతోష్ చెప్పకుండా వెళ్ళిపోయాడని ఆయన ఆరోపించారు. ఇదే సమయంలో అటుగా వెళుతున్న మల్లు నందిని అక్కడ యువజన కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో ఉండటంతో కారు ఆపి మాట్లాడామని అంతేతప్ప మల్లు నందిని కారుని ఎవరు అడ్డుకోవటం కానీ, వ్యతిరేకంగా మాట్లాడటం గాని జరగలేదని ఆయన విలేకరుల సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో ఆసిఫ్, ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాగమయిని సన్మానించిన సొసైటీ చైర్మన్ వీరభద్రరావు..



తల్లాడ, సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి న్యూస్):సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ను తల్లాడ మండల గంగదేవిపాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు సన్మానించారు. శనివారం నూతనకల్ గ్రామంలో గణేష్ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యేను సొసైటీ కార్యాలయంలో శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా సన్మానించినట్లు తెలిపారు. ప్రభుత్వ పరంగా వచ్చే రాయితీలను రైతులకు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేశుల రవి, కాపా సుధాకర్ , మాజీ సర్పంచ్ పోట్రు శరత్, మువ్వా రోశయ్య , కొమ్మినేని ప్రభాకర్, తూము నరసింహ రావు, సొసైటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస శిక్షణ




మధిర,సెప్టెంబర్14,ప్రజాజ్యోతి:మధిర మండల పరిధిలో క్రిష్ణపురంలో గల మహాత్మా జ్యోతిరావు పూలే ఇంటర్మీడియట్ గురుకుల కళాశాల విద్యార్థులు కు మేడ్చల్ మాజీ శాసనసభ్యులు కిచ్చన లక్ష్మారెడ్డి ఆర్థిక సహకారంతో వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణలో భాగంగా విద్యార్థులకు జీవిత లక్ష్యం,విశ్వ నాయకత్వ నైపుణ్యాలు,మానవతా విలువలు ,తల్లి తండ్రులు గురువుల గొప్పతనం,మెమరీ టెక్నిక్స్ వంటి పలు అంశాలు పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీనివాస్ ,ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ డైరెక్టర్ దిండి సుధాకర్, మోటివేషనల్ స్పీకర్స్ కొట కిషోర్ బాబు,సురేంద్ర, జయపాల్, వరుణ్ కుమార్ , ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# గణేష్ శోభాయాత్రలో పోలీస్ సూచనలు పాటించాలి






కొనిజర్ల, సెప్టెంబర్ 14, ప్రజా జ్యోతి: గణేష్ నిమజ్జనం దృశ్య శోభాయమాన యాత్ర నిర్వాహకులు పోలీస్ సూచనలు తప్పనిసరిగా పాటించాలి లేనిచో వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకో నున్నట్లు కొనిజర్ల ఎస్సై సూరజ్ తెలిపారు.ప్రజలకు పోలీసులు గణేష్ ఉత్సవాల నిర్వహిస్తున్న కమిటీలకు, కమిటీ సభ్యులకు, ప్రజలకు శనివారం సమావేశంలో ఏర్పాటు చేసి తగు సూచనలు చేశారు.శోభాయమన యాత్రలో డీజే సౌండ్ బాక్స్ లను ఉపయోగించరాదన్నారు. ఇలా ఉపయోగించిన సౌండ్ బాక్సును సీజ్ చేయడమే కాకుండా వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.శోభాయమాన యాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ మరియు కమిటీ సభ్యులు బాధ్యత వహించవలెనన్నారు.విద్యుత్ తీగలను మరియు వచ్చే పోయే వాహనాలను గమనించుకుంటూ యాత్రను నిర్వహించవలెనని తెలిపారు.శోభాయమన యాత్రలో అశ్లీల నృత్యాలు గానీ మతవిద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలను గాని అట్టి పాటల్ని గాని ప్రదర్శించ రాదన్నారు.శోభాయ మన యాత్రలో బాణాసంచా కాల్చుట పూర్తిగా నిషేధము, ఇట్టి విషయాన్ని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నిమర్జనం సమయంలో నీటి వద్ద తగు జాగ్రత్తలు పాటించవలెను మరియు నీటి వద్దకు చిన్న పిల్లలను రానీయకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ నిమర్జన కార్యక్రమం చేయవలెనని ఆయన కోరారు.

# గణేష్ పూజల్లో మంత్రి పొంగిలేటి, ఎమ్మెల్యే మట్టా.





సత్తుపల్లి సెప్టెంబర్14 ప్రజా జ్యోతి.:వినాయక చవితి పర్వదిన సందర్భంగా, ఉత్సవాల్లో భాగంగా, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం పట్టణంలోని పలు వినాయక మండపాలను సందర్శించారు. సింగరేణి, జూపల్లి కంటి ఆస్పటల్, పార్క్ దగ్గర ఉన్న వినాయక ఆలయం, పట్టణ శివారులో ఉన్న వినాయక మండపం, కృషి రోడ్ లోని మండపాలను సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి, ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణేష్ ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజలపై మెండుగా ఉండాలని, ప్రశాంత వాతావరణంలో పూజలు చేసుకుని నిమజ్జనం ఏర్పాటు చేసుకోవాలన్నారు, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం కాపాడుకుంటూ వస్తుందని, నిరాశ్రయులకు అండగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, రాష్ట్రంలో ఎక్కడ చిన్న లోటు కూడా రానీయకుండా, ప్రతి ఒక్కరికి అండగా ఉంటున్నాము అన్నారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గాదే చెన్నారావు, గ్రాండ్ మౌలాలి, కమల్ పాషా, రాకేష్, మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్, రఫీ, దొడ్డ రాజేంద్రప్రసాద్ (అమ్ములు), రాజేష్ ,వెంకటరామయ్య, సాయి, నాగరాజు ,తోట గణేష్ ,విరివాడ నాగభూషణం, ఉడతనేని అప్పారావు, సందీప్ గౌడ్, వనమా వాసు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# మల్లు నందిని ఓకే వర్గానికి ఓట్లు వేయిస్తున్నారని అసత్య ప్రచారం చేస్తున్న

వైరా, సెప్టెంబర్ 14 ( ప్రజా జ్యోతి ): ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో గత 30 రోజులు గా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ ఎన్నికలలో ఖమ్మం జిల్లా నుండి వేజెండ్ల సాయికుమార్ తో నియోజకవర్గ స్థాయిలో పోటీ చేస్తున్నా మా పానెల్ కి డిప్యూటీ సీఎం మల్లు బట్టి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని సపోర్టు చేస్తున్నట్లు సోషల్ మీడియాలో ప్రత్యర్థి వర్గీయులు ప్రచారం చేస్తున్నారని, మా ప్యానల్ కు మల్లు నందిని ఎటువంటి సపోర్టు చేయటం లేదు. అయినప్పటికీ జిల్లా యూత్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎడ్లపల్లి సంతోష్ టీం సభ్యులు మల్లు నందిని పై సోషల్ మీడియాలో సాక్షాధారాలు లేకపోయినా దుష్ప్రచారం చేస్తున్నారని, మా జిల్లా యూత్ కాంగ్రెస్ అభ్యర్థి వేజెండ్ల సాయికుమార్ పై సోషల్ మీడియాలో వాళ్ళ ప్రతిష్టను భంగం కలిగిస్తున్నారని, సోషల్ మీడియా లో అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వైరా పోలీస్ స్టేషన్ లో యూత్ కాంగ్రెస్ సభ్యులు ఫిర్యాదు చేశారు.




ఈ కార్యక్రమలో వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అభ్యర్థి ఇజ్జగాని సత్యం (నిప్పు ), మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట రామిరెడ్డి, టౌన్ నాయ కులు పల్లపు కొండలు, బండారు నాగరాజు పాల్గొన్నారు.

# మండలంలోని ప్రతి గ్రామం నెత్తురుతో తడిచిందే

**ప్రతి కుటుంబానికి పోరాటంతో ప్రత్యక్ష సంబందం ఉంది**
**బోనకల్ మండలంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలో**
**సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు**
**ఇప్పటికి ఆ పోరాట పటిమను కొనసాగిస్తున్నా ప్రజలు**
**సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్**
**ఏడుగురు అమరవీరులను ఒకే చితిపై దహనం చేశారు**
**సిపిఎం రాష్ట్ర సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు.**





బోనకల్,సెప్టెంబర్14,ప్రజా జ్యోతి:తెలంగాణా రాష్ట్రంలో నే కాదు ఉమ్మడి రాష్ట్రంలో కూడా బోనకల్ మండలానికి ఒక ప్రత్యేకమైన స్తానం ఉందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు.గోవిందాపురం గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ వారోత్సవాలో సభా సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అధ్యక్షతన జరిగింది.సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అక్షరం ముక్క రాని వాళ్ళను , నాగలి పట్టి దున్నటం తప్ప మరొకటి తెలియని వాళ్ళ ను, బాంఛాన్ నీ కాళ్ళు మొక్కుతా దొరా అని అనే అమాయకులను, గోచి వేసుకొని పాలేగాళ్లను, అనునిత్యం దోపిడీకి గురవుతున్న మహిళలను ఏకం చేసి ఒడిశాలను, బల్లెలను , కారపు ముంతల ఆయుధాలుగా చేసి రజాకార్ల కు , జమీందార్లకు , జాగిరిదార్లకు, నిజాం నిరంకుశ పాలన కు వ్యతిరేకంగా కమ్మునిస్టు పార్టీ ,ఆంధ్రమహాసభ చేసిన మహత్తర పోరాటంమే తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటమన్నారు. ఆ పోరాటంలో నాటి వరంగల్ జిల్లాకు ఎనలేని పేరుందనీ , అదే సమయంలో మధిర తాలుకా పోరాటాల్లో జిల్లాలోనే ముందంజలో ఉందన్నారు. మధిర తాలూకాకు చెందిన నల్లమల గిరి ప్రసాద్ దళ కమాండర్ గా పనిచేసి ప్రజల మన్నాలు పొందారున్నారు. ఎమ్మెల్యేగా ఎంపీగా పనిచేసే భారత కమ్యూనిస్టు పార్టీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఆయనకు తుపాకి తోట వలన శరీరంలో మచ్చ తప్ప జీవితంలో ఎటువంటి మార్చులేని నాయకుడు అన్నారు. నాటి మధిర తాలుకాలో అంతరభాగంగా ఉన్నా ప్రస్తుత బోనకల్ మండలానికి తెలంగాణా సాయుధ పోరాట ఉద్యమానికి విడదియ్యారని భంధం ఉందన్నారు . మండలంలోని ప్రతి గ్రామం తెలంగాణా సాయుధ పోరాట వీరుల రక్తంతో తడిచిందే. మండలంలోని ప్రతి కుటుంబానికి పోరాట చరిత్ర తో ప్రత్యక్ష, పరోక్షంగా సంభందం ఉంటుందన్నారు. ఈ మండలంలోని ఏ గ్రామానికి వెళ్లిన పోరాట వీరుల జ్ఞాపక స్థూపాలు ఎర్ర రంగులో మనకు దర్శనం ఇస్తాయన్నారు.

**ఇప్పటికి ఆ పోరాట పటిమను కొనసాగిస్తున్నా ప్రజలు:**సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ బోనకల్ బోనకల్ మండలం చిరునోముల కు చెందిన సాయుధ పోరాట యోధుడు రావేళ్ళ జానకిరామయ్య వరంగల్ జిల్లా ఆంధ్ర మహాసభ అధ్యక్షుడు గా , కమ్మునిస్టు పార్టీ కార్యదర్శి గా వ్యహరించాడరాన్నారు . ఇతని నాయకత్వం లో గోవిదాపురం, చిరునోముల, చొప్పకట్ల పాలెం, లక్ష్మీ పురం , టూటికుంట్ల, ముష్టికుంట్ల, పెద్దబీరవల్లి, సీతానగరం, రామన్నపేట , ఆళ్లపాడు , బోనకల్ బ్రహ్మణపల్లి, పొద్దుటూరు గ్రామాల్లోని యువత ఉద్యమ కారులగా తీర్చదిద్దబడ్డారని ఆయన గుర్తు చేశారు. గోవిందపురం గ్రామానికి చెందిన చుండూరు నరసింహయ్య దళ కమాండర్ గా పనిచేసి అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శిగా కూడా పనిచేశారని ఆయన గుర్తు చేశారు. పగలనక ,రేయన కట్టు బానిసలుగా పని చేయించుకొని కనీసం పెట్టేడు అన్నం పెట్టడానికి కూడా నానా చిత్రహింసలకు గురిచేస్తున్న భూస్వాములు, జమీదరుల ఆగడాలను వ్యతిరేకంగా యువతలో చైతన్యాన్ని నింపి పోరాటం వైపు మళ్లించడంలో రావేళ్ళ జానకి రామయ్య కీలక పాత్ర పోషించాడన్నారు. ఇప్పటికీ బోనకల్లు మండలంలోని గ్రామాలు ఆ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తున్నాయన్నారు.

**ఏడుగురిని ఒకే చితిపై దహన ఖాండ:**సిపిఎం రాష్ట్ర సమితి సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావురైతాంగ సాయుధ పోరాట యోధుల ఆచూకీ తెలపాలని గ్రామాల్లోని అమాయక ప్రజలను, ఇష్టం వచ్చినట్లు కొట్టుకుంటూ , ఆడవారిని అవమాన పరుస్తూ , దళాలతో సంభంధం ఉంది ఆచూకీ చెప్పని వారికి గుండు కొట్టించి గాడిదా మీద ఉరేగించిన సందర్భాలు కోకొల్లలు, 1948 ఫిబ్రవరిలో మధిర తాలుకాలో నిజాం సైన్యం, రాజకార్ మూకలతొ పాటు యూనియన్ సేనలు ఉమ్మడిగా రైతాంగ పోరాట వీరులను గాలిస్తూ గోవిందాపురం గ్రామ సరిహద్దులు అయిన ప్రొద్దుటూరు, రేపల్లె వాడా, ఆళ్లపాడు, పెద్దబీరవల్లి ,గార్లపాడు, లక్ష్మీ పురం , వల్లపురం గ్రామాల్లో జల్లెడ పడుతూ అక్కడి ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తూ ,నానా అరాచకాలు చేస్తూ వచ్చాయన్నారు . కానీ ప్రజల్లో ఏ ఒక్కరు కూడా దళాల జాడ చెప్పకపోవడంతో విసుగు చెంది , యూనియన్ సేదలు మీ దళనాయకులు మాకు దొరికారని వారిని చంపి వేసామని చెప్పి ఏడుగురు వ్యక్తులను వివిధ ప్రాంతాలలో చంపి గోవిందపురం తీసుకువచ్చారని ఆయన గుర్తు చేశారు.1948 ఫిబ్రవరి 10 వ తేదీన ఆళ్లపాడు కు చెందిన యాలమంద చంద్రయ్య, మందా అచ్చయ్య, వల్లపురం కు చెందిన మద్ది రాములు, గొర్రెముచ్చు అజరయ్య, గోవిందాపురం కు చెందిన కొత్తపల్లి కృష్ణమూర్తి , తమ్మరపు వెంకట కోటయ్య, రేపల్లెవాడకు చెందిన తమ్మినేని బుచ్చయ్య, సామినేని గోపయ్య, మదుపల్లి వారస్వామి లను అచ్చగావించారన్నారు. అదే సమయంలో గోవిందాపురం పరిసిర ప్రాంతాల్లోకి తీసుకురాగా తమ్మరపు వెంకట కోటయ్య, సైన్యం కళ్ళు కప్పి తప్పించుకోగా ,కొత్తపల్లి కృష్ణమూర్తి చిన్నవాడని వదిలెయ్యటతో బయటబడి గ్రామపజలకు సమాచారాన్ని అందించటం తో నాలుగు గ్రామాల ప్రజలు సుమారు 500 మంది చూస్తుండగా మిగిలిన ఏడుగురు వీరులను మంగలి గుట్టపై ఒకే చితిపై ఆ ఏడుగురు వీరులను కాల్చడం జరిగిందన్నారు. రైతాంగ సాయుధ పోరాటం ఎక్కువగా ఉన్న గోవిందాపురం , పరిసిర గ్రామాల మనోధైర్యం దెబ్బతిందని బావించి ఇంతటి ఘాతుకానికి వారు వడిగట్టారన్నారు . ఈ ఘటన చూసిన ప్రజలు బయపడక పోగా వారి పోరాటాన్ని మరి ఉధృతం చేసి పోలీసులపై తిరుగబడటంతో పోలీసులు పారిపోయారని ఆయన తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానాసిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, ఎర్ర బాబు, అజ్మీర రామ్మూర్తి , ఏపూరి లతా దేవి జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహ రావు , పోటు కళావతి , తాటి వెంకటేశ్వరరావు , సిహెచ్ సీతామహాలక్ష్మి, తోట రామాంజనేయులు,రావి శివరామకృష్ణ, పగడాల మల్లేష్ , జిల్లా సమితి సభ్యులు ఏనుగు గాంధీ , తూము రోషన్ కుమార్, తాటి నిర్మల, గాదె లక్మి నారాయణ, పగిడిపల్లి ఏసు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాన్నబాల రామకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దోదు శ్రవణ్ , ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికల రామకృష్ణ , ప్రజానాట్యమండలి నాయకులు దాసరి రాము సిపిఐ మండల సహాయ కార్యదర్శి జక్కుల రామారావు ,సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి ఏడు నూతల లక్ష్మణరావు ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య , కళ్యాణపు శ్రీనివాసరావు, పొన్నం రాంబాబు, సీనియర్ నాయకులు ఉమ్మినేని కోటయ్య , కళ్యాణపు బుచ్చయ్య , ఏఐఎస్ఎఫ్ నాయకులు జక్కుల నిఖిల్ , శివ, వంశి , ప్రతాప్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

---

## వ్యాసరచనలో శ్రీ ఆదర్శ విద్యార్థుల ప్రతిభ




చింతకాని సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి : టాటా సంస్థ నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. టాటా బిల్డింగ్ ఇండియా సంస్థ విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించేందుకు 'స్మార్ట్ ఇండియా నిర్మాణంలో యువత పాత్ర ' అనే అంశంపై దేశవ్యాప్తంగా పలు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఇటీవల నిర్వహించారు. ఈ పోటీల్లో సీనియర్స్ విభాగంలో నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయం విద్యార్థులు గుంటి గణేష్ (10వ తరగతి) దూబ నందిని, బైరు సాయి పూజలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. జూనియర్స్ విభాగంలో 8వ తరగతి చదువుతున్న మంద నిరోష, ఏడవ తరగతి చదువుతున్న కొదమ సింహం శ్రీహర్ష, నున్నా రుషితలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. పాఠశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో టాటా సంస్థ ప్రతినిధులు తుమ్మారపు భార్గవ్, సోమిరెడ్డిలు విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్, ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు గంగుల ప్రశాంతి, బోళ్ళ రేణుక, గోపీచంద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## వేధింపుల కేసు నమోదు

కల్లూరు సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి) :మండల పరిధిలోని చెన్నూరు గ్రామానికి చెందిన గంతోటి వెన్నెల ను తమ భర్త నాగరాజు,బావగారు,అత్త కలిసి 6 సెప్టెంబర్ 2024న రాత్రి 8 గంటల సమయంలో కుటుంబ గొడవల్లో భాగంగా గొడ్రాలివి అంటూ ఆమెను బూతులు తిట్టి చేతులతో కొట్టి గాయపరిచారని.అంతేకాకుండా బావగారైన గంతోటి వెంకటేశ్వర్లు లైంగిక వేధింపులకు గురిచేస్తు న్నాడంటూ వెన్నెల ఇచ్చిన ఫిర్యాదుతో వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షాకీర్ తెలిపారు.

# రాష్ట్రంలో చాపల దిగుబడి అధికంగా పెంచాలని మత్స్యకారులకు సూచన







## డాక్టర్ ఎం శ్యామ్ ప్రసాద్ సీనియర్ శాస్త్రవేత్త

కూసుమంచి సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి : మత్స్య పరిశోధన స్థానం పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు ఆధ్వర్యంలో, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక, వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో తెలంగాణ మత్స్య కారులకు జరుగుతున్న రీ సర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్స్-అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి పై 3 రోజులు శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ గారు మాట్లాడుతూ రీసెర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్స్ ను పూర్తిగా సద్వినియోగపరుచుకొని మత్స్య రైతులు తెలంగాణ రాష్ట్రంలో చేపల దిగుబడిని మరింత పెంచగలరని తెలిపారు. శ్రీ కె. శ్రీనివాసులు, నవోదయ పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ మత్స్య రైతులు ఆక్వాకల్చర్ రంగంలో ముందుకు రాణించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న సబ్సిడీ పథకాలతో పాటు బ్యాంకులలో రైతులకు ఉండే వివిధ పథకాలు మరియు లోన్లను కూడా ఉపయోగించుకొని ఆక్వా రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని కోరారు.శ్రీబి.రవీందర్మత్స్యశాస్త్రవేత్తమాట్లాడుతూరీసెర్క్యులేటరీ క్వాకల్చర్ సిస్టమ్స్ లలో" నీటి నాణ్యత ప్రమాణాలు, వాటి యొక్క ప్రాముఖ్యత, యాజమాన్యం వాటి యొక్క సగటు విలువల గురించి మత్స్య రైతులకు సంక్షిప్తంగా వివరించి క్షేత్రస్థాయిలో వారి చేతుల మీదుగా నీటి నాణ్యత ప్రమాణాలను కిట్స్ సహాయంతో కనుగొన్నారు.శ్రీ ఎస్. నాగరాజు సీనియర్ రీసెర్చ్ మాట్లాడుతూరీసెర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్స్ లలో సర్వసాధారణంగా వచ్చే చేపల వ్యాధులను గూర్చి వాటి యొక్క నివారణ మార్గాలను గురించి అదేవిధంగా చేపలకు వచ్చే వ్యాధులను నిర్ధారించడానికి, వ్యాధి నివారణ చర్యలు చేపట్టడానికి, కేంద్ర ప్రభుత్వం వారి సహకారంతో ఎన్ బి ఎఫ్ జి ఆర్ మరియు నాస్పాడ్ వారు కలిసి సంయుక్తంగా ప్రవేశపెట్టిన "రిపోర్ట్ ఫిష్ డిసీజెస్ యాప్ గురించి తెలంగాణ మత్స్య రైతులకు సవివరంగా వివరించడం జరిగింది. శిక్షణ కార్యక్రమం ముగింపు అనంతరం ప్రశంస పత్రాలను మత్స్య రైతులకు అందించారు ఈ కార్యక్రమంలో ఖమ్మం సూర్యాపేట జిల్లాల నుండి మత్స్యకారులు సుమారు 25 మంది పాల్గొన్నారు.

## మృతుడి బంధువుల అందోళన

### భారీ ట్రాఫిక్ జామ్

**జోగులాంబ గద్వాల :** మల్దకల్ బస్టాండ్ చౌరస్తాలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. .మద్దెల బండ గ్రామంలో బోయ నర్సింహులు మృతి హత్యగా భావించి మృతునికి మద్దతుగా బంధువులు రోడ్డుపై రాస్తారోకో చేసారు. నర్సింహులు ను చంపిన నిందితులను అరెస్ట్ చేయాలని మృతదేహంతో రోడ్డుపై భారీ నిరసనకు దిగారు. కలెక్టర్, ఎస్పీ వచ్చి న్యాయం చేసేదాక రోడ్డుపై మృతదేహాన్ని తరలించేదే లేదంటూ బంధువులు డిమాండ్ చరేసారు. ఈ నేపథ్యంలో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి.

## అక్రమంగా అటవీ సంపద తరలిస్తున్న ముఠా గుట్టురట్టు

**భద్రాద్రి కొత్తగూడెం :** ఆటవీ సంపదను అక్రమంగా తరలిస్తున్న ముఠాను ఫారెస్టు అధికారులు అరెస్టు చేసారు. ముగ్గురిని అదుపులోనికి తీసుకున్న ఫారెస్ట్ అధికారులు. ట్రాక్టర్ తో పాటు దొంగచాటుగా తరలిస్తున్న జమాయిల్ సీజ్ చేసారు. వాటిని అటవీ శాఖ కార్యాలయానికి తరలించారు.

## ధర్మారంలో డిప్యూటీ సీఎం భట్టి పర్యటన

**పెద్దపల్లి జిల్లా :** దర్మారం మండలంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి శ్రీధర్ బాబు తో కలిసి సుడిగాలి పర్యటన చేసారు. నందిమేడారం, కటికనపల్లి లో 33/11 కె.వి సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమక్షంలో ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డులో ధర్మపురి నియోజకవర్గంలోని ఆరు మండలాల మార్కెట్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవానికి హజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ తదితరులు హజరయ్యారు..

## కాంగ్రెస్ నేత సమ్మిరెడ్డి మృతి పట్ల టీపీసీసీ ఛీఫ్ సంతాపం

**హైదరాబాద్ :** కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ సమ్మిరెడ్డి సమ్మిరెడ్డి హఠాత్తు మరణం పట్ల టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేసారు. సమ్మిరెడ్డి లాంటి ఒక ఆప్త మిత్రుణ్ని కోల్పోయాను. ఇది పార్టీకి వ్యక్తిగతంగా నాకు తీరని లోటు.మూడు దశాబ్దాల పాటు సమ్మిరెడ్డి విద్యార్థి దశ నుంచి అనేక పదవులు నిర్వహించి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేసారు

## యుద్ధ ప్రాతిపదికన కాల్వ పునరుద్ధరించి రైతులకు సాగునీరు అందించాలి

-మొదటిపేజీ తరువాయి

వదలాలని, కాల్వ యూటి స్లాబ్, పాలేరు ఎడమ కాల్వ శాశ్వత పునరుద్ధరణ పనులు సైతం చేపట్టి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. భారీ వరదల వల్ల కలిగిన నష్టాలపై మంత్రి మీడియాతో మాట్లాడుతూ, ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 6 వరకు రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన అతి భారీ వర్షాలు, వరదల కారణంగా దాదాపు 10 వేల 300 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని అన్నారు. గంటల వ్యవధిలో 37 నుండి 38 సెంటీమీటర్ల మేర కుంభవృష్టి లాంటి వర్షం కురవడం వల్ల వాగులు, వంకలు ఏకమై భారీ ఎత్తున వరదలు వచ్చి ఇండ్లు, పశువులు, పంట పొలాలు, రోడ్లు, బ్రిడ్జిలు పెద్ద ఎత్తున నష్టపోయామని, దీనికి సంబంధించి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందించడం జరిగిందని మంత్రి తెలిపారు.

తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన భారీ విపత్తు నుంచి ప్రజలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని కోరామని, ముఖ్యమంత్రి అభ్యర్థన మేరకు రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ బృందాలు పర్యటించి క్షేత్ర స్థాయిలోని పరిస్థితులను గమనించాయని మంత్రి తెలిపారు. భారీ వర్షాల కారణంగా పాలేరు ఎడమ కాల్వకు గండి పడిందని, అదేవిధంగా మధ్య తరహా నీటిపారుదల ప్రాజెక్టులు, కొన్ని చెరువులు దెబ్బతిన్నాయని వీటిని యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేసి రైతులకు సాగునీరు సరఫరా చేయడం జరుగుతుందని, ఆ పనులను నేడు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించామని మంత్రి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వరద సహాయం కోసం అభ్యర్థన చేసి సమాంతరంగా ప్రజలను ఆదుకునే దిశగా రాష్ట్రం పనిచేస్తుందని, పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున పరిహారాన్ని త్వరలోనే అందజేయడం జరుగుతుందని, పూర్తి స్థాయిలో ఇల్లు నష్టపోయిన ప్రజలకు నెలాఖరు వరకు ఇందిరమ్మ ఇండ్ల క్రింద 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు.

వరదల కారణంగా పాక్షికంగా ఇండ్లు దెబ్బతిన్న వారికి 16 వేల 500 రూపాయల ఆర్థిక సహాయం అందించామని, కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయం అందిన తర్వాత రైతులకు మరింత సాయం అందించే దిశగా తమ ప్రభుత్వం ఆలోచన చేస్తుందని మంత్రి తెలిపారు. మన రాష్ట్రంలో ఉన్న 8 బేటాలియన్లలో ఒక్కో బెటాలియన్ నుండి 100 మంది పోలీస్ సిబ్బందిని ఎంపిక చేసి వరద సహాయక చర్యలపై ప్రత్యేక శిక్షణ అందించి, కావాల్సిన పరికరాలు సమకూర్చి, వరద సహాయం కోసమే ప్రత్యేకంగా కేటాయించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, భవిష్యత్తులో వచ్చే విపత్తుల నుంచి ప్రజలను రక్షించేందుకు అవసరమైన పడవలు, ఇతర సామాగ్రి పూర్తి స్థాయిలో కొనుగోలు చేసి సన్నద్ధమవుతామని మంత్రి తెలిపారు.

వరదలను పరిశీలించేందుకు మన రాష్ట్రానికి వచ్చిన కేంద్ర మంత్రుల సహకారం తీసుకుని అధిక సహాయం సాధన దిశగా కృషి చేస్తామని, వచ్చేవారం ప్రధానమంత్రి, కేంద్ర హెూం మంత్రుల సమయం తీసుకొని ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో మంత్రుల బృందం వెళ్లి విపత్తు సహాయం కోసం ప్రతిపాదనలు అందిస్తామని, విపత్తు సమయంలో ఎలాంటి బేషజాలకు తమ ప్రభుత్వం పోదని, మన రాష్ట్రానికి అత్యధికంగా కేంద్రం నుంచి విపత్తు సహాయం సాధన దిశగా కృషి చేస్తామని మంత్రి తెలిపారు. అనంతరం వరద ప్రభావితమైన కూసుమంచి మండలం మల్లాయిగూడెం, కట్టు కాచారం, తిరుమలాయపాలెం మండలం రావిచెట్టు తండ వద్ద దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జి, విద్యుత్ స్తంభాలు పరిశీలించి వాటి పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ పర్యటనలో మంత్రి వెంట ఇరిగేషన్ ఇఇ లు వెంకటేశ్వర రావు, అనన్య, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, అధికారులు, తదితరులు ఉన్నారు.